

## Blood Donation Programme on 25/3/22.

Blood Donated by students : 85.

Dignitaries Attended.

1) Dr. N. Sasikalagaru
Principal.
2) Dr. Hyder Ali
D.A.C.S.P.M, KNL
3). Dr. K. Ramalinga Reddy
Lecturer & RRC co-ordinator.
4). S. Venkatasubbaiah.
B.W.R.D.S.M.
5). Dr. Chakravarthi
Blood Bank, NDL.
6). Lecturers & students.

### సమాజ సేవలో యువత ముందుండాలి

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: సమాజ సేవకు యువత ముందుండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. శశికళ పేర్కొన్నారు. స్థానిక పీఎస్సీ, కేవీఎస్సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఆర్ఆర్సీ జోనల్ స్థాయి వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అలీ హైదర్, రామలింగా రెడ్డి, వెంకటసుబ్బయ్య, డా. చక్రవర్తి, డా. వెంకటేశ్వర్లు, రమేశ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



### రక్తదానంతో ప్రాణదాతలు కండి

[illegible]



రక్తదానం చేస్తున్న విద్యార్థులు


[illegible]



సాక్షి Sat, 26 March 2022
https://epaper.sakshi.com/c/67047326

# విధాత - రక్తదాత

అన్నదానం కన్నా
రక్తదానం మిన్న...
జన్మనిచ్చేది మాత
పునర్జన్మ నిచ్చేది రక్తదాత...



రక్తం పంచుకు పుట్టినవాడు అన్న
రక్తాన్ని పంచేవాడు వాడికంటే మిన్న
ఆస్తులు పంచుకునేవారు సోదరులు
ఊపిరి నిలిపేవారు రక్తదాతలు.

పంచితే తరిగేది ఆస్తి
దానం చేస్తే ఊరేది అసృక్కు

అన్నదానం క్షణకాలం ఆనందం
ధనదానం కొంతకాలం సంతోషం
రక్తదానం ఆజన్మాంతం స్మరణీయం
అందుకే ఇది మనందరికీ ఆచరణీయం

రుధిరాన్ని దారపోస్తే యోగి
అదిచేయలేనివాడే నిజమైన రోగి


ఎవరన్నారు దేవుడు రాడని?
కనపడలేదా నీ ప్రక్క బెడ్‌పై ఉన్నాడని!
ఎవరన్నారు దేవుడు లేడని?
నేనంటాను రక్తదాతే అతని రూపమని!

సంపదలనిస్తే దాత..
నెత్తురునిస్తే విధాత...!

మనిషిని మనిషి అనాలంటే...
ఒక్కసారైనా రక్తదానం చేయాలంతే...

వంద మంది శత్రువులను సంహరిస్తే వీరుడంటారు...
నెత్తురిచ్చి ఒక్కడిని బ్రతికించినా దేవుడంటారు...
ఆ దేవుడివి నువ్వే ఎందుకు కాకూడదంటాను
అందుకే రక్తదాతవి కమ్మంటున్నాను.

జైహింద్




My Poetry on Blood Donation : 25/03/2022.

**డా॥ కాటంరెడ్డి రామలింగారెడ్డి (కా.రా.రె)**
**అధ్యాపకులు, కర్నూలు**







## రెడ్ రిబ్బన్ క్లబ్‌పై అవగాహన

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. గురువారం కళాశాల ప్రిన్సిపల్ డా.శశికళ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు రక్తదాన ఆవశ్యకత, ఎయిడ్స్, టీబీ, కరోనా వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. ఐసీటీసీ కౌన్సిలర్ కె.నాగేంద్ర, డా.వరదరాజులు, నేస్తం అధ్యక్షురాలు సుధారాణి, కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ సమన్వయకర్త డా.కె.రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.

విద్యార్థికి బహుమతిని అందిస్తున్న ప్రిన్సిపల్ డా.శశికళ







25/NOV/2022.

RED RIBBON CLUB[RRC] AWARENESS PROGRAMME.

Attended By:-


1). Dr. N. Sasikala, Principal
2). Sri. Varadarajulu, M.D G.G.H, NDL.
3). Sudha Rani, Nestham Dist President.
4). K. Nagendra, ICTC coun.
5). S. Venkatasubbaiah, B.W.R.D.S.M, NDL
6). Staff & students.


Note:- Essay writting and Elocution winners got Prizes.

RED RIBBON CLUB [RRC] ACTIVITIES.

COMPETETIONS FOR STUDENTS.

25/11/2021.



Certificate Distribution to Blood Donors: 14/6/22.
By: Dr. N. Sasikala, Principal.

# రక్తదానంతో ఆరోగ్యం



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న దృశ్యం

బొమ్మలసత్రం: ప్రతి ఒక్కరు ఏడాదికి మూడుసార్లు రక్తదానం చేస్తే ఆరోగ్యంగా ఉంటారని నంద్యాల జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ విజయకుమార్ అన్నారు. మంగళవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆసుపత్రి ఆవరణలో ప్రతి ఒక్కరు మూడు సార్లు తమవంతు సాయంగా రక్తదానం చేస్తామని వైద్యులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కొంత కాలంగా రక్తదానం చేస్తున్న రక్తదాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నేషనల్ డిగ్రీ కాలేజీలో శిబిరం నిర్వహించి 50 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. కోవెలకుంట్లలోని సేవా సంస్థల సహకారంతో 70 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు సూపరింటెండెంట్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ శేషారత్నం, ఇన్‌చార్జి డీసీహెచ్ఎస్ జఫ్రుల్లా, తదితరులు పాల్గొన్నారు.




ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యులు

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

నంద్యాల(అర్బన్): అన్ని దానాల కన్న రక్తదానం గొప్పదని, రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళ పిలుపునిచ్చారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో మంగళవారం రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చన్నారు. అనంతరం రక్తదానం చేసి ప్రాణదాతలు అవుతామంటూ విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం సమన్వయకర్తలు డాక్టర్ గంగన్న, శ్రీనివాసులు, రెడ్‌రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ రామలింగారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

సాక్షి నంద్యాల
Wed, 15 June 2022
https://epaper.sakshi.com/c/68621910

RRC ESSAY WRITTING COMPETETION.

20 : SEPT : 2023.









RRC MEETING : 27 : SEPT : 2023.

DM&HO OFFICE, NDL.






RRC DISTRICT LEVEL COMPETETIONS.

OCT:01:2023.

3rd. PRIZE WINNER: RS:5000/-



STUDENT NAME : Y. VENKATA SUNIL.

CLASS : MECS; SEM: V.

PRIZE : 5K RUN, 3rd PRIZE.

# RRC DISTRICT COMMITTE MEETING
25 : OCT : 2023.







